www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు


జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -264 సోమవారం 9 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts





# ఆకాశం అదిరిపోయేలా

- ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు
- రాహుల్ సిప్లిగంజ్ ధూంధాం
- స్వయంగా వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
- ఆసక్తిగా తిలకించిన వీక్షకులు
- కట్టిపడేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు
- ఉర్రూతలూగించిన బతుకమ్మ పాటలు..కోలాటాలు
- ట్యాంక్‌బండ్‌పై సండే సందడే సందడి
- వైభవంగా ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల వేడుకలు

ప్రజావినికిడి,(హైదరాబాద్): ఇసుకేస్తే రాలనంత జనంతో ఆదివారం సంధ్యాసమయంలో ట్యాంక్‌బండ్ కిటకిటలాడిపోయింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ఇండియన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అజరు నేతృత్వంలో 9 సూర్యకిరణ్ విమానాలతో నిర్వహించిన ఎయిర్‌షో అదరహో అనిపించింది. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద వాయుసేన విన్యాసాల కార్యక్రమాన్ని, భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న హెచ్ఎండీఏ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ట్యాంక్‌బండ్‌పై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సందర్శించారు. పిల్లాపాపలు..చిన్నాపెద్దా..అనే తేడా లేకుండా వైమానిక దళాలు ప్రదర్శించిన విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. విమానాలు తమ సమీపానికి వచ్చిన ప్రతిసారీ కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు. తమ సెల్‌ఫోన్లలో బంధించారు. **మిగతాది 2లో...**



# రేవంత్ విధానాలతో రాష్ట్రం తిరోగమనం

- కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- ప్రజాస్వామ్యపాలనఅపహాస్యం
- భావప్రకటన స్వేచ్ఛకు భంగం
- కెసిఆర్ పాలనలో ఇరిగేషన్, రేవంత్ హయాంలో ఇరిటేషన్
- ఛార్జ్‌షీట్ విడుదల చేస్తూ బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు వ్యాఖ్యలు

2లో.



# నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

ఎయిర్ షో అనంతరం సచివాలయంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను సిఎం రేవంత్ రెడ్డి సహా మంత్రుల బృందం పరిశీలించింది. సచివాలయంలో పర్యటించిన సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాయంత్రం ఆరు గంటలకు విగ్రహాన్ని సిఎం రేవత్ ఆవిష్కరించను న్నారు. అనంతరం డ్రోన్ షోతో పాటు బాణసంచా కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా చూడాలని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంతో పాటు మంత్రులు, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

- ధరణి కోసం కొత్త యాప్
- ఈనెల ఒకటి నుంచి ఎన్ఐసీకి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు
- గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం
- రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం : మంత్రి పొంగులేటి



ప్రజావినికిడి,(హైదరాబాద్): సోమవారం నుంచి నిర్వహించబోయే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు దానికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకొచ్చామని చెప్పారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఏడాది కాలంగా పలు నిర్ణయాలు తీసుకుని, రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా ఆ విభాగంలో గణనీయనమైన ప్రగతిని సాధించామని వివరించారు. **మిగతాది 2లో...**



# నేటి నుంచి అసెంబ్లీ

## పలు బిల్లులకు ఆమోదం, కీలక అంశాలపై చర్చ అస్త్రశస్త్రాలను సిద్ధం

ప్రజావినికిడి,(హైదరాబాద్):: శాసనసభా, సమావేశాలు సోమవారం ఉ దయం 10:30 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభం రోజునే పలు బిల్లులను స భలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. మరియు పిం ఛన్ చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) ఆ ర్డినెన్సు, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్సు, హైదరాబాదు మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్సు,తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) ఆర్డినెన్సు, తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) ఆర్డినెన్స్‌లను సభలో ప్రవేశపెడుతారు. అలాగే వి ద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక, అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదిక, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ వార్షిక నివేదికలను సంబంధితశాఖల మంత్రులు సభలో ప్రవేశపెడుతారు.



# త్వరలో ఇంటింటికి టి ఫైబర్

- టి ఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పందాలు
- మరిన్ని సేవలతో మీ సేవ మొబైల్ యాప్

2లో.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అవివేక చర్య

- తెలంగాణ తల్లి రూపం మార్పుపై తొలిసారిగా స్పందించిన కేసీఆర్
- డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న కాంగ్రెస్ సర్కారు
- విగ్రహం రూపంపై విమర్శలు



ప్రజావినికిడి,(హైదరాబాద్):తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూర?త్వమని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రశ్నించారు. రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు రావాలి. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతు బంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది" అని కేసీఆర్ తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆకాశం అదిరిపోయేలా

(మొదటి పేజి తరువాయి)

వాయుసేన విమానాల ప్రదర్శనతో వీక్షకులు కుటుంబ సమేతంగా సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. ఎయిర్‌షోలో విమానాలు 360 డిగ్రీల కోణంలో తిరగడం, ఫల్టీలు కొట్టడం, ఒకదానినొకటి క్రాస్ చేసుకోవడం, త్రివర్ణ పతాకాన్ని సూచించేలా మూడు రంగుల పొగను ఒక స్వీకెన్స్‌లో విడుదల చేయడం, లవ్ సింబల్, దాని మధ్యలో బాణం గుర్తును గీయడం లాంటి విన్యాసాలు అబ్బురపరిచాయి. 'మా ప్రదర్శనలూ వీక్షించండి' అన్నట్టుగా ఎయిర్‌షో జరుగుతున్న క్రమంలోనే పక్షులు కూడా గుంపులుగా ట్యాంక్‌బండ్‌పై చక్కర్లు కొట్టడం వీక్షకులను కట్టిపడేసింది. ఎయిర్‌షోను, రాహుల్ సిప్లిగంజ్ పాటలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, ఆయా శాఖల ఉన్నతాధికారులు ట్యాంక్‌బండ్, ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వేదికల నుంచి వీక్షించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సమాచార శాఖ కమిషనర్ హరీశ్ స్వాగతం పలికారు.

'నమస్తే చిచ్చాస్%ౌ1,2,34ౌ%అరె పొద్దుగాలే బయలెళ్లు..బోనంపెట్టి బయలెళ్లు..గండిమైసికి మొక్కెళ్లు%ౌ%గాలిమోటరెక్కెళ్లు..అరె..పెద్దపులి%ౌ%' అంటూ తన గానంతో రాహుల్ సిప్లిగంజ్ హుషారెక్కించారు. పోతురాజు వేషం వేసిన కళాకారులతో ఆడిపాడారు. ఆయన ఆ పాట పాడుతున్నంత సేపు వీక్షకులు కూడా డ్యాన్స్ వేసి మరింత జోష్ పెంచారు. 'ఓహో ఓహో జంబియా..వలంపల్లి జంబియా..నాతో మాట్లాడు జంబియా..' అని పాడుతూ ఉర్రూతలూగించారు.నాటునాటు..సాంగ్‌తో పాటు పలు పాటలను పాడి వీక్షకులను మెప్పించారు. రాహుల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సత్కరించారు. మరో రెండు వేదికల్లో జి.నీల బృందం బోనాల కోలాటాన్ని, మైథిలి అనూప్ బృందం మోహని అట్టం, ప్రమోద్‌రెడ్డి బృందం భరతనాట్యాన్ని పదర్శించాయి. టీఎస్ఎస్ కళాకారులు పాటలు పాడి వినిపించారు. బిర్రు కిరణ్ టీమ్ థియేటర్ స్కిట్‌ను ప్రదర్శించింది.

# కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

(మొదటి పేజి తరువాయి)

ప్రజాపాలన-విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికపై పొంగులేటి మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతల నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థను తప్పించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్.ఐ.సీకి వాటిని అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈనెల ఒకటి నుంచి ఎన్.ఐ.సీ ఆ బాధ్యతలను చూస్తోందని చెప్పారు. ధరణి పోర్టల్ కారణంగా రైతులు గతంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై వారు సర్వ హక్కులూ కోల్పోయారని చెప్పారు. భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని వాపోయారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని అనేక కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను అధికారాన్ని అప్పగించామని వివరించారు. ఒక్కప్పుడు ధరణిలో ఏ ఎంట్రీ మారినా, ఎందుకు మారిందో తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో కానీ, కాగితాలపైగానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదన్నారు. కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి ధరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రతీదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశామని వివరించారు. గత ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించే వారనీ, కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ నివేదికను తప్పనిసరి చేశామని పొంగులేటి చెప్పుకొచ్చారు.

### ఒక్కో గ్రామానికి ఒక్కో రెవెన్యూ ఉద్యోగి

గత ప్రభుత్వం విఆర్‌వో, విఆర్‌ఎ వ్యవస్థను రద్దుచేసి గ్రామాల్లోని సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని మంత్రి విమర్శించారు. ఈ క్రమంలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచటానికి గ్రామాల్లో ఆయా సేవలను పునరుద్ధరించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు వీలుగా ఒక్కో గ్రామానికి ఒక్కో రెవెన్యూ ఉద్యోగిని నియమించడానికి కార్యాచరణను రూపొందించామని వెల్లడించారు.

### సిద్ధమైన కొత్త చట్టం

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా 'నూతన రెవెన్యూ చట్టం-2024'ను సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోతున్నామని మంత్రి తెలిపారు. ఆగస్టులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముసాయిదా చట్టాన్ని ప్రవేశపెట్టి, విస్తృతంగా చర్చించామని గుర్తు చేశారు. అదేరోజు సిసిఎల్‌ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా చట్టాన్ని పెట్టామని తెలిపారు. రైతు సంఘాలు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ అధికారుల నుంచి స్వీకరించిన సలహాలు, సూచనలతో కొత్త చట్టాన్ని తయారు చేశామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ చేసిన సూచనలు కూడా పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా యాచారం, నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలాల్లో పైలట్ ప్రాజెక్టును కూడా నిర్వహించామనీ, పద్దెనిమిది రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, అక్కడ అమలవుతున్న మంచి అంశాలను చట్టంలో పొందుపరిచామని వివరించారు. తరతరాల భూ సమస్యలకు ముగింపు పలికేలా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా, దేశానికే ఆదర్శంగా ఉండేలా ఒక రోల్ మోడల్‌గా '2024-ఆర్వోఆర్ చట్టా'న్ని తీసుకు రాబోతున్నామని వెల్లడించారు.

### ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం

ధరణి సమస్యల పరిష్కారానికి ఈ యేడాది మార్చి 1 నుంచి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 2.46 లక్షల దరఖాస్తుల్లో పెండింగ్‌లో ఉండగా, స్పెషల్ డ్రైవ్ ద్వారా 1.38 లక్షల దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. కొత్తగా 3.16 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన మొత్తం 5.62 లక్షల దరఖాస్తులలో 4.68 లక్షలను పరిష్క రించాం. తద్వారా దాదాపు 83 శాతం దరఖాస్తులను పరిష్కరించి రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా నిలించిందని వివరించారు. గత ప్రభుత్వంలో సంవత్సరాలు గడిచినా దరఖాస్తులకు మోక్షం లభించేది కాదనీ, ఇప్పుడు ఒక్క నెల్లోనే పరిష్కారం లభిస్తోందని తెలిపారు.

### దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

%ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగేండ్లలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలనీ, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన వివరించారు. మహిళల పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేస్తామనీ, మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో డబ్బును జమ చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు ఇండ్లు నిర్మించే గృహ నిర్మాణ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. ఆ విభాగాన్ని మూసేసి, ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తమ ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఆ శాఖను పునరుద్ధరించి, లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని చెప్పారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామని తెలిపారు.

# రేవంత్ విధానాలతో రాష్ట్రం తిరోగమనం

ప్రజావినికిడి,(హైదరాబాద్):

కాంగ్రెస్ పాలన సమస్తం.. ప్రజాపీడన పరాయణత్వం అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ త న్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రజాస్వామ్య పాలన అని, భావ ప్రకటనా స్వేచ్ఛ అని, నిరసన తెలిపే హక్కులను కాపాడుతామని అభయహ స్తం మేనిఫెస్టో మొదటి పేజీ, మొదటి లైనులో కాంగ్రెస్ హా మీ ఇచ్చిందని గుర్తుచేశారు. సోనియమ్మ ఆరు గ్యారెంటీలు ఇస్తే.. తాను ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న రేవంత్‌రెడ్డి చెప్పారని.. తీరా చూస్తే ఏడాది పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అపహాస్యం పాలైందని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పా లన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో ఆదివారం శాసనసమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్‌ఎలు సబితా ఇంద్రారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్ పలువురు నేతలతో కలిసి మాజీ మంత్రి హరీష్‌రావు విడుదల చేశారు.

ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడు తూ.. కాంగ్రెస్ ఏడాది పాలనలో భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని అన్నారు. నిరసన తెలిపే హక్కు లేదని.. నిరంకుశత్వమే మిగిలిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఎరుగని నిర్బంధ కాండను రుచి చూపిస్తున్నారని చెప్పారు. స్కూళ్ల ముందు, గురుకులాల ముందు పోలీసు పికెట్లు ఎన్నడన్న చూశామా..? అని ప్రశ్నించారు. ముఖ్యమ ంత్రి సొంతూరుకు ఎవరైనా వెళ్లాలంటే పోలీసు స్టేషన్‌లో అనుమతి పత్రాలు తీసుకోవాల్సిన దుర్మార్గాన్ని ఎన్నడన్నా విన్నామా..? కన్నామా..? అని అడిగారు. రేవంత్ రెడ్డి పాలన ప్రతికూల ఆలోచనలు, నిర్ణయాలతో ప్రారంభమైందని, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత లేదని ఆక్షేపించారు.పదేళ్లలో కెసిఆర్ పెంచిన తెలంగాణ ప్రతిష్టను కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాదిలోనే దిగజార్చిందని, ఎడతెగని వేదనతో తిరోగమన రాష్ట్రంగా మార్చారని హరీష్ రావు ఆరోపించా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతికూల విధానాలతో రాష్ట్రం నష్ట పోయిందని, మార్పు అంటూ ఏదో ఆశించిన ప్రజలు హతాశులయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, రాష్ట్ర అభివృద్ధి మసకబారిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అపరిపక్వత, అసమర్థత రాష్ట్రాన్ని దెబ్బతీశాయని ఆరోపించారు. పదేళ్ల కెసిఆర్ పాలన దేశానికి దిక్సూచి అయితే రేవంత్ చెప్పిన మార్పు దేశం ముందు నవ్వుల పాలైందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన చిత్తశుద్ధి, స్థిరత్వం లేని పాలనగా అభివర్ణించారు. రేవంత్‌రెడ్డి కూల్చిన ఇళ్లు తప్ప ఏడాదిలో కట్టిన ఒక్క ఇళ్లు కూడా లేదని ఆక్షేపించారు.

పోలీసు కుటుంబాలను పోలీసులతో కొట్టించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనను తిట్లు, కొట్లు, ఓట్లు, నోట్లుగా అభివర్ణించారు. ప్రజాదర్బార్‌కు సిఎం ఒక్క రోజు 5 నిమిషాలు మాత్రమే వెళ్లారని, సచివాలయంలో సిఎం ఉండే 6వ అంతస్తుకు ఎవరికీ అనుమతి లేదని, జర్నలిస్టులు వెళ్లాలన్నా తమ ఫోన్లు డిపాజిట్ చేసి వెళ్లాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు.సిఎం మీడియాపై ఆంక్షలు విధించడంతోపాటు సోషల్ మీడియాపై కేసులు పెట్టించారని విమర్శించారు. రోడ్డు ఎక్కని వర్గం అంటూ లేదని పేర్కొన్నారు. ప్రశాంతతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో నేడు అశాంతి, అలజడి నెలకొన్నదని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని, నేరాలు పెరిగిపోయాయని ఆరోపించారు. చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందని పేర్కొన్నారు. గాంధీ భవన్ సూచనల ప్రకారం పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు. శాంతి భద్రతల వైఫల్యంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనక్కు పోతున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కానీ, బస్సులు తగ్గించారని తెలిపారు. పదేళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్ల అప్పు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.లక్ష కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. 1.53 లక్షల ఎకరాల పంట ఘనత అని గొప్పగా చెప్పుకుంటున్నారు 2014 ముందు ఎందుకు పండలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. కెసిఆర్ ఏం చేయకపోతేనే కోటి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందా..? అని అడిగారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో శనివారం సిఎం ప్రారంభించిన మూడింటిలో ఒక్క పని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందా..? అని అడిగారు. ఏడాదిలో పాలమూరు -రంగారెడ్డిలో తట్టెడు మట్టి కూడా ఎత్తని రేవంత్ రెడ్డికి పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత లేదని పేర్కొన్నారు.తాము సవాల్ చేస్తే ఆగస్టు 15 వరకు అందరికీ రుణమాఫీ అన్న సిఎం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశారని హరీష్ రావు మండిపడ్డారు. దేవుళ్లను మోసం చేసినందుకే భూకంపం వచ్చిందని కొందరు అంటున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికి కూడా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. కెసిఆర్ చెప్పినట్లే రైతుబంధుకు రాంరాం అయిందని, బోనస్‌ను బోగస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగుల రెక్కల కష్టంతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి వారి రెక్కలు విరిచారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి, 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 6 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో కాంగ్రెస్ వాళ్లకు మాత్రమే జాబులు కనిపిస్తున్నాయని చెప్పారు.

అది జాబ్ లెస్ క్యాలెండర్ అని విమర్శించారు. గురుకులాలకు రేవంత్ పాలనలో గ్రహణం పట్టిందని అన్నారు. సిఎం తన నేరపూరిత నిర్లక్ష్యంతో రేవంత్ రెడ్డి తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చారని ఆరోపించారు. పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకపోవడం వతల్ల గ్రామాలు, పట్టణాలలో అపరిశుభ్రత నెలకొన్నదని, దాంతో వ్యాధులు ప్రబలుతున్నారని చెప్పారు. ఏడాది అయినా ఉద్యోగుల పిఆర్‌సికి దిక్కే లేదని అన్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్లు కూల్చారని, ఈ అంశంపై తమ పోరాటానికి తలొగ్గి ఇళ్లు కూల్చమని ప్రకటించారని తెలిపారు. కానీ కూలిన ఇళ్లకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

## నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజి తరువాయి)

శాసనసభా, శాసనమండలి సమావేశాలు ఈసారి వాడీవేడిగా జరగనున్నాయి. సభలో అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టే వ్యూహంతో ప్రధాన ప్రతిపక్షం, గతంలో అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఎదురుదాడికి పాలకపక్షం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. గత బీ ఆర్‌ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి స్థానంలో కొత్త ఆర్ ఓఆర్ చట్టాన్ని ఇదే సమావేశాలలో తీసుకరాబోతున్నట్టు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించిన తెలిసిందే. కాగా దీంతో పాటు ఇదివరకే ఆర్డినెన్స్‌తో తీసుకొచ్చిన హైడ్రా బిల్లు ఈ సమావేశాల లో చట్టం కాబోతుంది. అలాగే మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ నామకరణం, గతంలో గవర్నర్ తమిళసై హయాంలో తిరస్కరించిన కొన్ని బిల్లులకు కూడా కొన్ని సవరణలతో ఈ సమావేశాలలో ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పక్కదారి పట్టిన ధ రణి తప్పిదాలు, విద్యుత్ కేంద్రాలపై ఏర్పాటులో జరిగి న అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీల కుంగుబాటు, ఫోన్ ట్యాపింగ్ తదితర అంశాలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిషన్లపై కూడా ఈ సమావేశాల లో పెట్టాలని పాలకపక్షం భావిస్తుంగా, కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవ డం, పూర్తిస్థాయిలో జరగకపోవడం, మూసీనదిలో అక్రమకట్టడాల కూల్చివేతలు, హైడ్రా చట్టబద్ధతా, అది చేపట్టిన కూల్చివేతలు, గురుకుల విద్యాలయాలలో ఇటీవల జరిగిన ఘటనలు, ఎన్నికల సందర్భంగా ఇచ్చి న ఆరు గ్యారంటీలో పూర్తిస్తాయిలో అమలుకు నోచుకోకపోవడం తదితర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీతకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ సమయా త్తం అవుతుంది. ఈ మేరకు పార్టీ ఎ మ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

శాసనసభా, శాసనమండలి సమావేశాలు ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై సోమవారం స్పీకర్ ప్ర సాద్‌కుమార్ అధ్యక్షతన జరిగే బీఏసీలో (బిజినెస్ అ డ్వజరీ కమిటీ) ఖరారు కానున్నది. పెండింగ్‌లో ఉన్న బిల్లు ల అమోదం కోసం ఈ సమావేశాలను నిర్వహిస్తుండటంతో సమావేశాల పనిదినాలు వారం కంటే మించకపోవచ్చని పాలకపక్ష నేతల సమాచారం. కాగా ఈ సమావేశాలను మొక్కుబడిగా కాకుండా నెల రోజుల పాటు ని ర్వహించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటీఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# త్వరలో ఇంటింటికి టి ఫైబర్

ప్రజావినికిడి,(హైదరాబాద్):

రాష్ట్రంలో ఇంటింటికి ఇంటర్‌నెట్ సేవలను తక్కువ ధరలకు అందించేందు ఉద్దేశించిన టి ఫైబర్ కనెక్టివిటీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన మూడు జిల్లాల్లోని ఒక్కో గ్రామంలో టి ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సేవలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా టి ఫైబర్ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి పలు సంస్థలతో మంత్రి సమక్షంలో ఎంఓయులు జరిగాయి. టి ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టివీ వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు.టి ఫైబర్ ద్వారా శ్రీరాంపూర్ వాసులతో మంత్రి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సర్వీసులు అందుబాటులో వచ్చాయన్నారు. టీ-ఫైబర్ కోసం కొన్ని ప్రాంతాల్లో అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అభివృద్ధి కేవలం హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితం కాదని ముఖ్యమంత్రి అన్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని కూడా బయటకు తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉపాధి పెంచే ప్రతి పరిశ్రమ మాకు ముఖ్యమని మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ మందికి ఉపాధి క ల్పిస్తామన్నారు.అందుకే కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు గత పదేళ్లుగా దాదాపుగా 4 వేల కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వలేదని మంత్రి తెలిపారు. దశల వారిగా ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రోగ్రెసివ్ ఐడియాస్ ను ప్రభుత్వంతో పంచుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. రాష్ట్రంలో ప్రగతిని ఆపాలని విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. వచ్చే నాలుగేళ్ళలో ఇండస్ట్రీస్ లోను నంబర్ వన్ గా నిలుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మరిన్ని సేవలతో తయారు చేసిన మీ సేవ మొబైల్ యాప్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మొబైల్ లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం చేర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్యాప్ సర్టిఫికెట్, సిటిజన్ నేమ్ చేంజ్, లోకల్ సర్టిఫికెట్, మైనారిటీ సర్టిఫికేట్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సీనియర్ సిటిజెన్ మెంటెనెన్స్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా మీ సేవా మొబైల్ యాప్‌లో చేర్చి అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని రోజులు ఫిజికల్ గా వెళ్లి తీసుకునే అంశాలను ఇక నుంచి మీ సేవ నుంచే పొందే అవకాశం కల్పించామన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మరోవైపు రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ మంత్రి ప్రారంభించారు.రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో పలు సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. రూ. 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల ప్రతినిధులు ఒప్పందాలు చేసుకున్నారు. లెన్స్ కార్ట్, ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్ తదితర సంస్థల ప్రతినిధులతో పరిశ్రమల శాఖ ఎంఓయు చేసుకుంది. మంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. లెన్స్ స్కార్ట్ హైదరాబాద్‌లో ఉత్పత్తులను ప్రారంభించనుంది. సీతారాంపూర్‌లో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ ఎంఓయూ కుదుర్చుకుంది.

డిఫెన్స్ రంగంలో పెట్టుబడులకు ప్రభుత్వంతో ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. అనంతరం మంత్రి మాట్లాడుతూ అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళు _న్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పని చేస్తున్నామని తెలిపారు. జవాబు దారి తనంతో మేమేం చేశామో చెప్పామని, ఏడాదిగా మేమేం చేశాం.. వచ్చే నాలుగేళ్ళు ఏం చేయబోతున్నామో విజయోత్సవాల ద్వారా చెప్తున్నామన్నారు. యాప్ ద్వారా రైతులు త్వరంగా రుణాలను పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని తెలిపారు.

# ఓయూ అంతర్ కళాశాలల యోగ పోటీలు..

## ఉత్తమ ప్రతిభను కనబరిచిన శ్రీదత్తరాధ మనోహర్ జాతీయ స్థాయికి ఎంపిక..





ప్రజావినికిడి,(హైదరాబాద్): ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో అంతర్ కళాశాల యోగా పోటీలు నిర్వహించడం జరిగింది చాదర్ఘాట్ లోని ఆర్జీ కేడియా కళాశాలలో నిర్వహించిన పోటీలకు డిగ్రీ పీజీ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతిని మండలోజు శ్రీ దత్తరాధా మనోహర్ ఎల్బీనగర్ అవినాష్ కళాశాలలో బీకాం థర్డ్ ఇయర్ చదువుతున్నారు. తుల్జాపూర్ వినోద్ శిక్షణ సారథ్యంలో బ్రిడ్జి భూషణ కోటి యోగా సెంటర్లో అకంటితమైన దీక్షతో క్రమశిక్షణతో పాల్గొని ఉత్తమ ప్రదర్శనలు కనబరిచి ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది.అదేవిధంగా తమ గురువుల సలహా సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో మెలుగుతూ వచ్చే సంవత్సరం జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉంది అని తెలిపారు విజేతలకు ఓయూ అంతర్ కళాశాలల టోర్నమెంట్ కార్యదర్శి ప్రొఫెసర్ రాజేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఎస్ వి కాబ్రా,డైరెక్టర్ డివిజి కృష్ణ,సంయుక్త డైరెక్టర్ రామచంద్రమూర్తి చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనకు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

## : ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత కుమారుడు కిరణ్ కు2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):కొత్తపేట డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ నందు నివాసం ఉంటున్న నర్సింహా తలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,రుద్ర యాదగిరినేత పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు..

**- కోరని రాజకుమార్..**



ప్రజావినికిడి,(హైదరాబాద్):డిసెంబర్08 దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్, తెలంగాణ ఏర్పాటులోనూ తిరుగులేని శక్తి కాంగ్రెస్

ప్రత్యేక తెలంగాణ నినాదం ఏడు దశాబ్దాల నాటిది, కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి కానీ స్థానిక ప్రజల ఆకాంక్ష నెరవేరడానికి,వందల మంది ఆత్మబలిదానాలతో పాటు 2014 వరకు వేచి చూడవలసి వచ్చింది.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ సుప్రీమో సోనియాగాంధీ.ఒక తల్లిగా తెలంగాణ తల్లుల కడుపు తీపిని అర్థం చేసుకుని, రాజకీయ ప్రయోజనాలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. సోనియాగాంధీ అంటే పార్టీలతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తల్లి వంటి వారు. డిసెంబర్9సోనియమ్మ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సోనియమ్మకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ జాయింట్ సెక్రటరీ కోరని రాజ్ కుమార్ తెలియజేశారు. సోనియమ్మ జన్మదినోత్సవంతో పాటు ఇదే రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్రమంతటా ప్రజాపాలన సంబరాలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైభవోపేతంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే రైతులకు మహిళలకు వివిధ వర్గాల వారికి సీఎం రేవంత్ రెడ్డి అత్యద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేసి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చ పార్టీ అనే విషయం అందరికీ తెలిసిందే,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కారణం కూడా కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజలు తెలుసుకున్నారని అందుకు సోనియాగాంధీ చేసిన నిస్వార్థమైన కృషి ఫలితంగానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని కోరని రాజకుమార్ గుర్తు చేశారు.ఈరోజు ఆవిష్కరిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతి తెలంగాణ బిడ్డ తప్పక హాజరై కృతజ్ఞతలు చెల్లించుకోవాలని కోరని రాజకుమార్ పిలుపునిచ్చారు.

# ఇబ్రహీంపట్నంలో ఈ నెల 10వ తేదీన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలి రండి..

## వద్దిగళ్ల బాబు తురకయంజాల్ మున్సిపాలిటీ జేఏసీ అధ్యక్షుడు..



ప్రజావినికిడి,(మునగనూరు): మునగనూరు గ్రామం తురక యంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ జేఏసీ అధ్యక్షుడు వద్దిగల బాబు. సీనియర్ నాయకుడు కొంగర రవి సీనియర్ నాయకుడు.పందిసతీష్ కలిసి ఆవిష్కరించారు. వద్దిగళ్ల బాబు మాట్లాడుతూ,నెల 10 వ తేదీన ఇబ్రహీంపట్నం లో తలపెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చెయ్యాలని కోరుతూ, ప్రతి గ్రామం నుంచి మండలం నుంచి మాదిగలు వద్ది గల బాబు పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో మాదిగల సమాయత్త సమావేశం లో ఇబ్రహీంపట్నం మాదిగ జెఏసికన్వీనర్ బోసుపల్లి ప్రతాప్ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్ ఎస్ పి రవిగాళ్ల బాబు. మాట్లాడుతూ యువకులకును ఉద్దేశించి ఏబిసిడి వర్గీకరణ గురించి క్లుప్తంగా వివరించి 10వ తేదీన జరిగే సమావేశనికి మాదిగ రిజర్వేషన్. సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అదేవిధంగా ప్రొఫెసర్ కాసిం,ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారు అందరూ తప్పకుండా హాజరు అవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన ఎన్. బచ్చిగల చందు జంగయ్య. బచ్చు గల అశోక్... దోమలపల్లి ఓంకార.. మల్లెల లింగం, చెన్నమ్మ,అండాలు మంగమ్మ స్వాతి, అధిక సంఖ్యలో మీటింగ్ రావాల్సిందిగా కోరుతున్నాం అన్నారు.

# ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్, టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక -అధ్యక్షునిగా కృష్ణ





ప్రజావినికిడి, (హయత్ నగర్):ప్రతినిధి

ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు,జనరల్ సెక్రెటరీ,కోశాధికారి పదవులకు బ్యాలెట్ పద్ధతి ద్వారాఎన్నికలు నిర్వహించారు. ఈ అసోసియేషన్లో ఆటోనగర్లో పనిచేసే మెకానికల్ టెక్నీషియన్ అసోసియేషన్ 521 సభ్యత్యాలు ఉండగా 463 మంది తమ ఓటును వినియోగించుకున్నారుమూడు పోస్టులకు ఒక్కొక్క పోస్టుకు ఇద్దరు చొప్పున ఆరుగురు పోటీ చేయగా వారిలో ముగ్గురుగెలుపొందారు అధ్యక్షులుగా కృష్ణ,జనరల్ సెక్రెటరీ గా రవి,ట్రెజరర్ గా సత్యనారాయణ గణ విజయం సాధించారు . అనంతరం కమిటీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం చేసి తపాకాయలు పేల్చి స్వీట్ పంచుకున్నారు. అనంతరం అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ, ఆటోనగర్ లారీ మెకానిక్ కార్మికులకు నన్ను గెలిపించినందుకు ముందుగా అసోసియేషన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మికులకు ఎలాంటి సమస్య ఉన్న ముందుండి పోరాడుతానని ప్రతి ఒక్క కార్మికునికి ఇల్లు జాగా వచ్చేంతవరకు కృషి చేస్తానని ఎలాంటి సమస్యలు ఉన్న కార్మికులకు తరపున పోరాడుతానని ప్రతి ఒక్క లారీ మెకానిక్ రోడ్డు మీద వర్క్ చేస్తున్నారని వారికి సొంత షాపులు ఇప్పించేంతవరకు ప్రభుత్వంతో పోరాడుతానని నా మీద నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించినందుకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా ముందుంటానని నూతన అధ్యక్షులు కృష్ణ తెలిపారు.

# సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో జైపూరి కాలనీ వాసులుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు...





ప్రజావినికిడి,(నాగోల్): జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం రోజున ఉదయం 9:30 గంటల నుండి సుప్రజ హాస్పిటల్ డాక్టర్ల సహాయంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్,ఈసీజీ, బి.ఎం.పి,సిబిపి, టెస్టులు నిర్వహించారు.అదేవిధంగామెడిసిన్స్ కూడా అందజేశారు.జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సుప్రజ హాస్పిటల్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కటకం నర్సింగరావు చెరుకు చిరంజీవి జైపూరి కాలనీ అధ్యక్షులు శ్యామల యాదగిరి కార్యదర్శి కస్తూరి అశోక్ ఆర్గనైజర్ వేణుగోపాల్ గుమ్మడి వెంకట్ రెడ్డి దాక్షారావ్ కిరణ్ సిహెచ్.శ్రీనివాస్ రాఘవాచారిమనోజ్గౌడ్ దుబాయ్ నర్సింగ్ శ్యామల పద్మ, ఎం.పద్మ సావిత్రి వినోద్ సుప్రజహాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు పాల్గొన్నారు.అయితే డాక్టర్స్ సహకారంతో సుమారు 85 మందికీవైద్యం అందించారు.

# గోపాల్ ముదిరాజ్ కూతురు వివాహానికి పలువురు రాజకీయ నాయకులు హాజరు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఆదివారం రోజు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ కూతురు వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ అలాగే ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అదేవిధంగా ఎల్బీనగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి అలాగే పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరూర్నగర్ బిజెపి సభ అట్టర్ ప్లాప్ అయ్యింది.

## టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బిజెపి పార్టీకి రాష్ట్రంలో ఆదరణలేదని,నడ్డా సభకు 2వేల మంది జనం కూడా లేక వెలవెల పోయిందని.. వారి సభ అట్టర్ ప్లాప్ అని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఎద్దేవా చేశారు.
శనివారం రోజు జరిగిన బిజెపి సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు వేసిన విమర్శలపై మధుయాష్కిగౌడ్ ఆదివారం ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి రామ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పార్టీ నేతలు ముద్దగోని రామ్మోహన్ గౌడ్,ఎస్వీ కృష్ణ ప్రసాద్,గజ్జి భాస్కర్ యాదవ్ తదితరులతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
11ఏళ్ల బిజెపి పాలనలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇచ్చింది ఏమిటో చెప్పలేని దుస్థితిలో బిజెపి నాయకులు ఉన్నారని పేర్కొన్నారు.
తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను ప్రజలు గెలిపిస్తే తెలంగాణకు తెచ్చింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. రూపాయ నిధులు తీసుకురాలేని చేతకాని దద్దమ్మలు మీరు కాదా? అని పేర్కొన్నారు.పర్యాటక మంత్రిగా బొగ్గు గనుల శాఖ మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన నిధులు ఎన్ని చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు.
బిజెపి పాలిత రాష్ట్రాలలో ఏనాడైనా రైతులను మాఫీ చేశారా,ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఎప్పుడైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. అధికారంలో రాకముందుకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడు? ప్రశ్నించారు.బిజెపి అంటేనే భారతీయ జూటా పార్టీ అని విమర్శించారు.
మద్దతు ధర కల్పించాలని రైతులు ఆందోళన చేస్తుంటే అణిచివేతే తప్ప ఏనాడైనా మోదీ వారి వద్దకు వెళ్లి సమస్య విన్నాడా? 3000 చదరపు కిలోమీటర్ల చదరపు విస్తీర్ణంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించారంటే మోడీ ప్రభుత్వం వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు.
మూసి పునరుద్జీవంతో కాలుష్య రహితం నగరంగా హైదరాబాదును అభివృద్ధి చేస్తామంటే బిజెపి,బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటతో అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీతో ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతుంటే.. ఒకపక్ష పార్టీ నాయకులకు కళ్ళ మంటగా ఉందని విమర్శించారు.
తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వ కృషితో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు హైదరాబాదుకు వస్తున్నాయని,స్కిల్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుతుందని పేర్కొన్నారు.
బీఆర్ఎస్ హయంలో 7 లక్షల కోట్లతో అప్పుల కుప్పగా తెలంగాణను మార్చినప్పటికీ..ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 500లకే సబ్సిడీ సిలిండర్ల అందజేత, ఉచిత కరెంట్ అందిస్తున్నది బిజెపి బీఆర్ఎస్ నేతలకు కల్పిస్తలేదా ? అని ప్రశ్నించారు.
మల్లెడ్డి రామ్ రెడ్డి ముద్దగొని రామ్మోహన్ గౌడ్,దరిపల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత నాయక్,డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,నెలపాటి రామారావు బుడ్డా సత్యనారాయణ, పన్నాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు రమేష్ నాయక్,గౌని నరసింహ గౌడ్,కందికంటి శ్రీధర్ గౌడ్,కోటగిరి శ్రీనివాస్, బద్రినాథ్,సంరెడ్డి భుజంగారెడ్డి,భీమిలి రామకృష్ణారెడ్డి ,గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ అంటేనే జుమ్లా పార్టీ.

**కేంద్రం నుండి కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చాడో చర్చకు సిద్ధం: ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్.**

బిజెపి పార్టీ అంటేనే జుమ్లా పార్టీ అని, సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభకు పోస్టర్లు వెలిసిన అంతా జనం కూడా రాలేదని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ విమర్శించారు. ఆదివారం ఎల్బీనగర్ లోని
సితార హోటల్ లో రోడ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్,ముద్దగొని రామ్మోహన్ గౌడ్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ,బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డ మాట్లాడుతుంటేనే సభలో 1000 మంది జనం కూడా లేరు అని ఎద్దేవా చేశారు. ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలదోచేందుకు బిజెపి అన్ని రాష్ట్రాలలో కుట్రలు చేస్తుందన్నారు. బిజెపిని తెలంగాణలో విశ్వసిస్తే లేరని అన్నారు.చైనా దేశం 3000 చ.కిలోమీటర్ల భూభాగాన్ని ఆక్రమిస్తే బిజెపి ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందన్నారు.కిషన్ రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి కనీసం తన ఎన్నుకున్న నియోజకవర్గమునైన అభివృద్ధి చేయాలన్నారు.
ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బిజెపి పార్టీలు తప్పుడు ప్రచారాలను చేస్తున్నారన్నారు. వారణాసి,సబర్మతి లపై ఉన్న ధ్యాస మూసి అభివృద్ధిపై ఎందుకు లేదని బిజెపి నాయకులను ప్రశ్నించారు.సాక్స్ , శానిటైజర్లు,ఓడ మాస్ కాయిల్స్,
కూలర్ల మధ్యలో పడుకొని బిజెపి నాయకులు మూసి పక్కన దొంగ దీక్షలు చేస్తుందన్నారు.6 గ్యారంటీలను అమలు చేశామని
వరికి బోనస్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. నాగోల్ నుండి శంషాబాద్ వరకు మెట్రో రైల్ పొడగింపుకు ప్రతిపాదనను తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

---

## శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ సమావేశం..

**ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ శాసనసభపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
సోమవారం రోజు నుండి శాసన సభ అలాగే శాసన మండలి సమావేశాలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో.. శాసన సభ అదేవిధంగా శాసన మండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ నుండి ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు.

## శ్రీ కంఠమేశ్వర స్వామి దేవాలయ నూతన ప్రతిష్ఠాపన

**కార్యక్రమంలో కార్పొరేటర్ పవన్ కుమార్..**



ప్రజావినికిడి,(క్రొత్తపేట): ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీలో శ్రీ శ్రీ కంఠమేశ్వర స్వామి దేవాలయ నూతన ప్రతిష్ఠాపన కార్యక్రమలో పాల్గొన్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు రాహుల్ గౌడ్, సాయినాథ్ గౌడ్,తోట మహేందర్ యాదవ్, నాయికోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చార్జిషీట్ కాదు..రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నాం : పొన్నం

ప్రజావినికిడి,(హైదరాబాద్):



కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి ఇచ్చింది చార్జిషీట్ కాదని, వాటిని రిప్రజెంటేషన్ గా భావిస్తున్నామని %-% మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. బిజెపి ,బిఆర్ఎస్ వేరు కాదని, వాళ్ళిచ్చిన ప్రజెంటేషన్ చార్జిషీట్స్ మాకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావించి వాటిని కూడా పరిశీలిస్తామన్నారు. కానీ దురదృష్టకరం ఎంటంటే సంవత్సర కాలం పరిపాలన తరువాత ఇవాళ మమ్మల్ని విమర్శించిన చార్జిషీట్ ఫైల్ చేసి ఉంటే బాగుంటుండేదని, కాని ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుండే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మళ్ళీ సంవత్సరం కాగానే చార్జిషీట్ అని ఇస్తే ఇది భవ్యం కాదని పొన్నం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నెలకు ప్రభుత్వం ఎలా నడుస్తుందన్నారు, పిల్లి శాపనార్థాలు పెట్టారు. ప్రభుత్వాన్ని కూల గొడతామన్నారు, ఇద్దరు కలిసి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. వారిచ్చిన చార్జిషీట్ అంశాలు ప్రజా సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని హామినిచ్చారు.

## కడజాతి నాయకులకు ఒక న్యాయం... అగ్రకుల నాయకులకు ఒక న్యాయమా..

**కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత పది ఏళ్లుగా నియంతృత్వ ధోరణి అవలంబించిన వెలమదొర కుటుంబానికి చెందిన దొరలను ఒకానొక సందర్భంలో మాట్లాడిన మాటలను ఒక కులాన్ని ఉద్దేశించి మాట్లాడినట్టుగా చిత్రీకరించి షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకరయ్య పై వెలమ కులస్తుల చేత బురదజల్లే ప్రయత్నం చేయడం పనికిమాలిన చర్యగా తప్పుగా భావిస్తున్నాం.రజక కులానికి చెందిన ఓ పేదింటి బిడ్డ ఎమ్మెల్యే అయినందుకు అగ్రకులాల వారు జీర్ణించుకోలేకపోతున్నారు.కావాలని అక్కసుతో గోరంతను కొండంత చేసి కడజాతి బిడ్డలను దూషిస్తే వేలమ అగ్రకుల అహంకారుల భరతం పడతాం.దీనివెనుక పెద్ద కుట్ర నే జరిగిందని భావిస్తున్నామని ఎంతటి వారినైనా వదిలేది లేదని ఎమ్మెల్యే పి ఏ కు ఫోను చేసి.ఎమ్మెల్యే శంకరయ్య పై దుర్భాషలాడిన వ్యక్తిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం..అని ఎం.డి ఇబ్రహీం అన్నారు.

## గజ్వేల్ లో ఘోర ప్రమాదం...

### ఇద్దరు కానిస్టేబుళ్లు దుర్మరణం

**ఈసీఐఎల్ లో మారథాన్ కోసం వెళుతుండగా ప్రమాదం**

**జాలిగామ బైపాస్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో స్పాట్ లోనే మృతి**




ప్రజావినికిడి,(గజ్వేల్ :
గజ్వేల్ లో ఆదివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. జాలిగామ బైపాస్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఓ బైక్ ను వేగంగా ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మరణించిన వారిని పరంధాములు, వెంకటేశ్వర్లుగా గుర్తించారు. పరంధాములు రాయపోల్ పోలీస్ స్టేషన్ లో, వెంకటేశ్వర్లు దౌల్తాబాద్ పీఎస్ లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం ఈసీఐఎల్ లో జరుగుతున్న మారథాన్ లో పాల్గొనేందుకు వారిద్దరూ బైక్ పై బయలుదేరగా జాలిగామ బైపాస్ రోడ్డులో ప్రమాదం జరిగిందని వివరించారు. కాగా.. ఈ ప్రమాదంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కానిస్టేబుళ్ల కుటుంబాలకు సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హరీశ్ రావు హామీ ఇచ్చారు.

## సంధ్య థియేటర్ ఘటనలో ముగ్గురి అరెస్ట్

**పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట**

**రేవతి అనే మహిళ మృతి కేసు నమోదు చేసిన పోలీసులు**

**తాజాగా థియేటర్ యజమాని, మేనేజర్, సెక్యూరిటీ మేనేజర్ అరెస్ట్**



ప్రజావినికిడి,(హైదరాబాద్):
పుష్ప-2 రిలీజ్ కు ముందు డిసెంబరు 4వ తేదీ రాత్రి 9.30 గంటలకు హైదరాబాదులో ప్రీమియర్ షో వేయడం, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ రావడం, తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా ముగ్గురిని అరెస్ట్ చేశారు. సంధ్య థియేటర్ ఓనర్, మేనేజర్, సెక్యూరిటీ మేనేజర్ లను పోలీసులు అరెస్ట్ చేసిన చిక్కడపల్లి పోలీసులు వారిని రిమాండ్ కు తరలించారు. కాగా, ఈ ఘటనలో హీరో అల్లు అర్జున్ పై కూడా కేసు నమోదైంది. మృతి చెందిన మహిళ కుటుంబానికి అల్లు అర్జున్ ఇటీవలే రూ.25 లక్షల సాయం ప్రకటించారు. ఆమె కుటుంబానికి తాను అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

